## బిసి బిల్లు ఆమోదం చరిత్రాత్మక విజయం



మెయిన్‌లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 01 సెప్టెంబరు, 2025 | పేజీలు :08


రూ.20 లక్షలైనా

# ఇందిరమ్మ ఇళ్లంతేనా..

**అంబేద్కర్ భవన పరిమాణంపై దళితుల అసంతృప్తి, నిధులు నీరుగారుతున్నట్లు ఆరోపణ**

**దళిత నియోజకవర్గమైన చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న అంబే-ద్కర్ భవన పరిమాణంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భవన నిర్మాణం కోసం 20లక్షల రూపాయల నిధులు మంజూరవగా, కేవలం రూ.5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు పరిమాణంలో మాత్రమే నిర్మిస్తుండడంపై అధికారులు కాంట్రాక్టరుతో కలిసి నిధులు నీరుగార్చుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.**



**ప్రజాపక్షం/చెన్నూరు** :దళిత నియోజకవర్గమైన చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన పరిమాణంపై సర్వత్రా విమర్శలు వెల్లువెల్తుతున్నాయి. భవన నిర్మాణ నిమిత్తం గతంలో దాదాపు 18గుంటలు స్థలాన్ని కేటాయించగా 8 గుంటల స్థలాన్ని పట్టణానికి చెందిన పలువురు అక్రమార్కులు ఆక్రమించారని, పలువురు సంఘ నాయకులే కొద్ది సంవత్సరాల క్రితమే అక్రమార్కులతో చేతులు కలిపి అంబేద్కర్ భవనానికి కేటాయించిన స్థలాన్ని అన్యక్రాంతం చేశారని, ఇటీవలే భవన నిర్మాణం కోసం 20లక్షల రూపాయల నిధులు మంజూరవగా, కేవలం 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు పరిమాణంలో మాత్రమే నిర్మిస్తుండడంపై అధికారులు కాంట్రాక్టరుతో కలిసి నిధులు నీరుగార్చుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, పద్మశాలీ, మైనార్టీ,మేర, మార్వాడి, విశ్వబ్రాహ్మణ వంటి అగ్ర కుల సంఘాల భవనాలు పట్టణ కేంద్రంలో గత పాలకులు ఉన్నతంగా నిర్మించేందుకు సహకరించగా, ప్రభుత్వం నుండి వచ్చే ఎస్సీ సబ్ ప్లానింగ్ నిధులు కోట్లాది రూపాయలు నియోజక వర్గానికి మంజూరవుతున్నా రాష్ట్రంలోనే ఉన్నత స్థానం కలిగిన స్థానిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అంబేద్కర్ భవన నిర్మాణం కోసం కేవలం 20 లక్షల రూపాయల నిధులు మాత్రమే మంజూరు తరువాయి 2లో



## సెప్టెంబర్ 7 కొండగట్టు అంజన్న ఆలయం

# మూసివేత

ప్రజా పక్షం/మల్యాల : చంద్రగ్రహణం సందర్భంగా జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామీ ఆలయాన్ని సెప్టెంబర్ 7 ఆదివారం దాదాపు 16 గంటల పాటు మూసి వేయనున్నట్లు ఈవో శ్రీకాంత రావు పత్రిక ప్రకటనలో తెలిపారు. రాహుగ్రస్త చంద్ర గ్రహణం కారణంగా మధ్యాహ్నం 12:30 కు ఆలయ తలుపులు మూసి వేసి , అన్ని ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు,తిరిగి గ్రహణ అనంతరము సెప్టెంబరు 8 సోమవారం ఉదయం 3 గంటలకు సుప్రబాతం తో ఆలయ తలుపులు తెరిచి పుణ్యాహవచనం, సంప్రోక్షణ, తిరుమంజనము చేసి 7 గంటల నుండి భక్తులకు స్వామీ వారి దర్శనానికి అనుమతిస్తామని ఈవో తెలిపారు

# మహిళ హత్యకేసులో నిందితుల అరెస్టు

**ప్రజాపక్షం/జమ్మికుంట/ ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలం గ్రామంలో శనివారం రాత్రి జరిగిన గర్భిణీ మహిళ హత్యకేసులోని నిందితులను 24 గంటల్లోనే అరెస్టు చేసినట్లు హుజురాబాద్ ఇంచార్జీ ఏసీపీ శ్రీనివాస్ జీ తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామానికి చెందిన ముద్రబోయిన రాములు 20 సంవత్సరాల క్రితం కనగర్తికి చెందిన రేణుకతో వివాహమైంది. వారికి అభిలాష్, బన్నితేజ అనే ఇద్దరు కుమారులున్నారు. రాములు వృత్తి రిత్యా వరంగల్ వెళుతున్న క్రమంలో అక్కడ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న చిగురుమామిడి మండలం బొమ్మనపల్లికి చెందిన పెళ్లయి భర్తతో వేరుగా ఉంటున్న తిరుమలతో పరిచయం ఏర్పడి ఏడు సంవత్సరాల క్రితం రెండవ వివాహం చేసుకుని అదే గ్రామంలో వేరు కాపురం పెట్టారు. ఈ క్రమంలో రాములు మొదటి బార్య కొడుకులు తిరుమలపై కక్ష పెంచుకుని తరుచు గొడవ పడుతుండేవారని, ప్రస్తుతం తిరుమల ఏడు నెలల గర్బవతి కాగా మొదటి నుండి తిరుమల గర్బవతి కావడం ఇష్టం లేని రాములు, అప్పటికే తిరుమలపై కక్ష పెట్టుకున్న మొదటి బార్య, ఆమె కుమారులు తిరుమలను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని రాములు చిన్న కుమారుడైనా బన్నితేజను ప్రేరేపించగా.. ఒంటరిగా ఉన్న తిరుమలను శనివారం బన్నితేజ గొంతుకోసి చంపినట్లు ఏసిపి తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఇల్లందకుంట పోలీసులు పారిపోతున్న నిందితులను ఆదివారం అరెస్టు చేసి నేరానికి ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీపీ తెలిపారు. ఈ కేసు చేదించడంలో చాక చక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మి నారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ లను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించినట్లు ఏసీపీ శ్రీనివాస్ జీ తెలిపారు.



# వినాయక మంటపాలలో వెలిచాల విస్తృత సందర్శన



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**కరీంనగర్‌లో విస్తృతంగా గణపతి మండపాలను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్ల మెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు సందర్శించారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు అలుపెరగకుండా వినాయకుని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా చోట్ల రాజేం దర్‌రావుకు ఘన స్వాగతం పలికారు. ఉదయం సీతా రాంపూర్‌లోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్దకు వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొత్తపల్లిలో బాపూజీ యూత్ క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వావిలాలపల్లి, కిసాన్‌నగర్, సరస్వతి నగర్, బుట్టి రాజారాం కాలనీ, చింతకుంటతో పాటు తదితర కాలనీల్లో వినాయక మండపాలను సందర్శించి పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సంధర్బంగా రాజేందర్‌రావు మాట్లా డుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కరీంనగర్ ప్రజలు సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అన్ని రంగాల్లో క రీంనగర్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా స్వామివారు కరుణ చూపాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. వినాయక మండప నిర్వాహకులు, స్థాని కులు, మాజీ ప్రజాప్రతినిధులు వెలిచాల రాజేందర్‌రా వును శాలువాఓ ఘనంగా సత్కరించారు. ఆయా కార్య క్రమాల్లో మాజీ కార్పోరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, కాం గ్రెస్ నాయకులు, కాలనీవాసులు, తదితరులున్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వీర్ల



**ప్రజాపక్షం/రామడుగు:**రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన ధోనాపాటి సీతారామచంద్ర రెడ్డి బార్య రాజమనెమ్మ ఇటీవల మరణించగా ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంక టేశ్వర రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్ర గాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పార్టీ రామడుగు మండల అధ్యక్షుడు గంట్ల జితేం దర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మా మిడి తిరుపతి, పూడూరు మల్లేశం, పార్టీ మాజీ మ ండల అధ్యక్షుడు జూపాక కరుణాకర్, మాజీ స ర్పంచులు దాసరి రాజేందర్‌రెడ్డి, చాడ శేఖర్‌రెడ్డి, ఒంటెల వెంకటరమణరెడ్డి, చాడ ప్రభాకర్‌రెడ్డి, జ వ్వాజిశేఖర్,మాజీఎంపిటిసిలుతదితరులున్నారు.

# రాహుల్ గాంధీపై అసత్య ఆరోపణలు మానుకోవాలి



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ఓట్ చోరీ గద్దె చోర్ అనే నినాదంతో రాహుల్ గాంధీ బీహార్‌లో పెద్ద ఎత్తున దేశ ప్రజల సహకారంతో యాత్ర చేపడు తుంటే ఆ యాత్రకు బ్రహ్మరథం పడుతూ యావత్ దేశం రాహుల్ గాంధీ బాటలో నడుస్తుందని ఓర్వ లేక రాహుల్ గాంధీ పై అసత్య ఆరోపణలు చేస్తు న్నారని అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రం లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం ప్రతి పక్షనాయకుడు రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత ఉందని అంటూ కేటిఆర్ చేస్తున్న నినాదాలు చూసి చిన్న పిల్లవాడు కూడా నవ్వుకుంటున్నాడు యూరియా అనేది కేంద్ర ప్రభుత్వం పంపిస్తే రాష్ట్రం ప్రభుత్వం పంపిణీ చేస్తుందని లెక్కలతో సహా వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన కూడా కేటిఆర్ రాష్ట్ర ప్రభు త్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చై ర్మన్ తలారి రాణి నర్సింలు, కొండం రాజిరెడ్డి, గజ్జల రాజు, గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మండ ల నాయకులు జిల్లా నాయకులు విద్యార్థి విభాగం యూత్ విభాగం మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నాయకులు భీమా సాహెబ్‌తో పలువురు హౌస్ అరెస్ట్



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**బంజారా, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తీసివేయాలని ఆదివాసీ నాయకులు సోయం బాపూరావు, తెల్లం వెంకటరావు సుప్రీం కోర్టులో కేసు వేసిన విషయంపై రాష్ట్రస్థాయిలో గిరిజన సంఘాల నాయకులు, మేధావులు, న్యాయ నిపుణులతో ఆదివారం హైదరాబాదులో జరుగుతున్న చర్చగోష్టిలో పాల్గొనడా నికి కరీంనగర్ నుంచి బయలుదేరిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్, జిల్లా అధ్య క్షుడు బోడా మోహన్ నాయక్, రాష్ట్ర నాయకులు శివరా జులను పోలీసులు ముందస్తుగా హౌజ్ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా భీమా సాహెబ్ మాట్లాడుతూ బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తీసివేయాలనడం చట్ట విరుద్ధమ న్నారు. రెండు తెగల మధ్య వైశమ్యాలు పెంచి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రయత్నిస్తున్న ఆదివాసీ నాయకులు బాబురావు, తెల్ల వెంకటరావులను అరెస్టు చేయాలన్నారు. బంజారా లంబాడీలను పార్లమెం టులో చట్టం ద్వారా ఎస్టీ జాబితాలో చేర్చారని, ఇది చట్ట బద్దంగా జరిగిన ప్రక్రియ అని, దీనిపై రెచ్చగొట్టే చర్య లకు దిగడం సరికాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో బలమైన వాదనలు వినిపించాలని కోరారు. దీనిపై రాష్ట్రస్థాయిలో గిరిజన సంఘాల తరపున ప్రభుత్వానికి త్వరలో కొన్ని సూచనలు చేస్తామని తెలి పారు. అక్రమ అరెస్టులను గిరిజనలు, ప్రజాస్వామ్యవా దులు ఖండించాలని కోరారు.

# బిఆర్ఎస్ జెండా కార్యక్రమంలో పాల్గొన్న వీర్ల వెంకటేశ్వరరావు



**ప్రజాపక్షం/ రామడుగు:** రామ డుగు మండల కేంద్రంలోని బస్టాం డ్ వద్ద, గోపాల్‌రావుపేటలోని బస్టాండ్ చౌరస్తా వద్ద జెండా కార్య క్రమంలో భాగంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటే శ్వరరావు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు మార్కొండ కిష్టారెడ్డి, తౌటు మురళి, మాజీ మార్కెట్ చైర్మన్లు మామిడి తిరుపతి, గంట్ల వెంకటరెడ్డి, పూడూరు మల్లేశం, మాజీ మండల అధ్యక్షుడు జూపాక కరుణాకర్, జిల్లా రైతుబంధు సమితి మాజీ సభ్యులు వీర్ల సంజీవరావు, మాజీ సర్పంచులు పంజాల జగన్ మోహన్ గౌడ్, చాడ శేఖర్ రెడ్డి, దాసరి రాజేందర్‌రెడ్డి, ఒంటెల వెంకటరమణ రెడ్డి, సైస్ల కరుణాకర్, జూపాక మునీం దర్, వీర్ల రవీందర్ రావు, జవ్వాజి శేఖర్, చిలుముల ప్రభాకర్, చాడ ప్రభాకర్ రెడ్డి, జుట్టు లచ్చయ్య, మాజీ ఎంపిటిసిలు ఏపూరి తిరుపతి గౌడ్, వంచ మహేందర్ రెడ్డి, దాసరి అరుణ్, కానుకం కనకయ్య, బుగ్గ మల్లారెడ్డి, నాయకులు నాగి శేఖర్, పైండ్ల శ్రీనివాస్, లంక మల్లేశం, ద్యావ బాపురెడ్డి, ఎడవెల్లి మల్లేశం, కొడిమ్యాల రాజేశం, ఆరపెల్లి ప్రశాంత్, వేల్పుల హరికృష్ణ, పర్శరాములు గౌడ్, చిరుత జగన్, చెన్నూరు శ్రీకాంత్ రెడ్డి, కిట్టు గౌడ్, పెసరి రాజమౌళి, మామిడి నరసయ్య, పెగడ శ్రీనివాస్ తదితరులున్నారు.

# వైద్యం కోసం రూ. 1.22 లక్షలు సాయం



**ప్రజాపక్షం / ధర్మపురి:** రెండు కిడ్నీలు చెడిపోవడంతో వైద్య ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఓ బాధితు డికి ఫేస్‌బుక్ మిత్రులు రూ.లు 1.22లక్షలు సాయం అందించి అండగా నిలిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన నలువాల రాయపోచయ్య గతంలో కూలి పని చేస్తూ భార్య పిల్లల్ని పోషిస్తూ వచ్చాడు. సుమారు మూడేళ్ల క్రితం రాయపోచ య్యకు రెండు కిడ్నీలు చెడిపోవడంతో పనిచేయని స్థితి ఏర్పడింది. దీంతో భార్య గంగమ్మ కూలీ పని చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తుండగా భర్త వైద్య ఖర్చులు భారంగా మారాయి. వీరి దీన పరిస్థితిని ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తెలుసు కుని ఆగస్టు 4న ఫేస్‌బుక్‌లో పోస్టు చేస్తూ బాధితుడి వైద్య ఖర్చులకు సహాయం అందించాలని కోరాడు. దాతలు స్పందించి గంగమ్మ బ్యాంకు ఖాతాకు రూ.లు 1.22ల క్షలు విరాలు అందించారు. ప్రస్తుత వైద్య ఖర్చులకు వాటిలో నుండి కొంత మొత్తాన్ని జగిత్యాల బ్యాంక్ అధి కారుల చేతుల మీదుగా గంగమ్మకు పంపిణీ చేయిం చారు. మిగతా డబ్బులు ఆమె బ్యాంకు ఖాతాలో నిల్వ ఉంచినట్లు రమేష్ తెలిపారు.

# రూ.20 లక్షలైనా ఇందిరమ్మ ఇళ్లంతేనా..

(మొదటి పేజీ తరువాయి)

చేసి చేతులు దులుపుకోగా, అట్టి నిధులను అధికారులు నీరుగా రుస్తూ భవన పరిమాణాన్ని తగ్గిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నా రు. అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తయితే అధికారిక కార్యకలాపా లు, కమ్యూనిటి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనుకూలం గా భవన నిర్మాణం ఉంటుందని ఆశపడిన దళితుల ఆశలపై నీళ్లుజ ల్లి నిడకడగా పదిమంది నిల్చోలేని దుస్థితి నెలకొననున్నదని, మరో మారు మంత్రి అంబేద్కర్ భవన పరిమాణం, నిర్మాణ పనులపై దృష్టి సారించి అన్ని కార్యకలాపాలకు అనుకూలంగా అంబేద్కర్ భవనం ఉండేలా చూడాలని దళిత సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**ఉన్నతంగా అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలి : జంగంపల్లి సంజయ్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు, చెన్నూరు**



భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబే ద్కర్ పేరున చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్మితం అవుతున్న భవనాన్ని ఉన్నతంగా ఏర్పాటు చేయాలి. అగ్రవర్ణ కుల సంఘాల భవనాలను గత పాలకులు ఉన్నతంగా ఏర్పాటు చేశారు. కానీ ఇప్పుడు మంత్రిగా కొనసాగుతున్న దళిత మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అంబేద్కర్ భవన నిర్మాణం కోసం తూతూమంత్రంగా కేవలం 20 లక్షల రూపాయల నిధులు మాత్రమే కేటాయించారు. అట్టి నిధులను సైతం సంబంధిత అధికారులు మామూలుగానే తీసు కుంటూ కాంట్రాక్టరుతో చేతులు కలిపి 5 లక్షల రూపాయలకు సమానమకు 20 లక్షల రూపాయల నిధులు కేటాయించిన అంబే ద్కర్ భవన నిర్మాణం చేపట్టడం దారునం. ఇప్పటికైనా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అంబేద్కర్ భవన నిర్మాణంలో జరుగుతున్న అక్రమంపై విచారణ చేపట్టి, మరిన్ని నిధులు కేటాయించి అంబే ద్కర్ భవన నిర్మాణాన్ని ఉన్నతంగా ఏర్పాటు చేసి దళితుల ఆత్మగౌ రవాన్ని కాపాడాలి.

# పిఆర్‌సి అమలు చేసి కనీస వేతనం అమలు చేయాలి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:**తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లా యిస్ యూనియన్(సిఐటియు) అనుబంధ కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిటీ 9వ మహాసభ ముకుందలాల్ మిశ్రాభవన్‌లో ఆదివారం జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు హాజరై మాట్లాడారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కరీంనగర్ జిల్లా కేంద్రంలో 100 పడకల ఇఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. డ్యూటీలో భాగంగా ప్రమాదంలో కార్మికులు చనిపోతే వారికి దహన ఖర్చు లకు రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మర ణిస్తే 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఒకపూట(8గంటల) పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో భవిష్యత్ కార్యచరణ రూపొందించనున్నామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముక్కెర బుజ్జమ్మ, జిల్లా అధ్యక్షుడు అశోద రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ కంపెల్లి పోచయ్య తదితరులున్నారు.

# రాహుల్‌గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**ఏఐసీసీ ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ చిత్రపటానికి ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు క్షీరాభి షేకం చేశారు.ఆదివారం పాతబస్టాండ్ వద్ద పాలతో చిత్రపటానికి పాలభిషేకం చేసి మండల అద్యక్షులు సద్దిలక్ష్మారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నర్సయ్య మాట్లాడారు.బీజేపి శ్రేణులు రాహుల్ దిష్టిబొమ్మ దహనం చేయడంలో పాలభిషేకం చేశామన్నారు.బీజేపి నాయకులు దుందు డుకు చర్యలకు పూనుకుంటుందని వారికి తప్పకుండా సమాధానం చెబుతామని ఆగ్రహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్య దర్శి వంగగిరిధర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు వెంట ఉన్నారు.

# సిరత్ - ఎ - ముస్తఫా క్విజ్ కాంపిటీషన్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర భావితరాలకు సన్మార్గంలో నడవడానికి దోహద పడుతుందని, పిల్లల్లో చిన్ననాటి నుండే భక్తి భావ్యం పెంపొందించడానికి సీరత్ ఏ ముస్తఫా క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక మూన్ ఫంక్షన్ హాల్ లో అహిలే సున్నత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీరత్ ఏ ముస్తఫా క్విజ్ కాంపిటీషన్ పరీక్షలు జరిగాయి.ఈ క్విజ్ కాంపిటీషన్ పరీక్షల్లో దాదాపు 300కు పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనీ పరీక్షలు రాశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జామా మసీద్ ఇమామ్ మౌలానా అజీముద్దీన్ అహ్మద్ హాజరై మాట్లాడుతూ సీరత్ ఏ ముస్తఫా క్విజ్ పోటీలు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితం, ఆయన బోధనలు, మరియు ఇస్లామిక్ చరిత్రపై జ్ఞానాన్ని పెంపొందించడానికి నిర్వహించబడతాయనీ అన్నారు. ప్రతి సంవత్సరం అహిలె సున్నత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ క్విజ్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా ముజాహిద్ రజా , మౌలానా అబ్దుల్ ముఖిత్ రజా, ఫజీల్ రజా, సాహిల్ రజా, సైఫ్ రజా, సల్మాన్, ఉస్మాన్ ఆలి, మహమ్మద్ సాజిద్ అహిలే సున్నత్ ఫౌండేషన్ సభ్యులు, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## గణనాథుని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో హిందూ స్వరాజ్ యూత్, ఆర్యవైశ్య సంఘం భవనంలో, శ్రీరాజేశ్వర యూత్ , మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి , ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు .ఈ సందర్భంగా వారిని కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ ,ఏఎంసీ డైరెక్టర్ చాడ సత్తయ్య ,చాడ వెంకటరమణ ,ఎర్ర శ్రీనివాస్ , వెలిచాల బుచ్చయ్య ,రంగ రవీందర్ ,పల్లెర్ల గంగాధర్ ,రేగుంట రాజేశం ,అడగురి మల్లేశం ,దేవరకొండ శ్యాంసుందర్ ,కాసారపు ప్రవీణ్ గౌడ్ ,కార్తీక్ ,నేరెళ్ల మహేష్ , గ్రామ మాజీ ఉపసర్పంచ్ అత్తెన శివరాజం,ఏఎంసీ డైరెక్టర్ అత్తేన శివయ్య ,రాజు రాజేందర్ ,రమేష్ ,వర్ధ మహేష్ ,మందాటి గంగన్న ,బంగుడపు తిరుపతి ,గడప రవి ,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కుంకుమ పూజ



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలో శివాజీ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ఆదివారం వినాయకునికి విశేష పూజలతో పాటు పూజారి సందీప్ చార్యులు మహిళలచే వైభవంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఒకరికొకరు వయనాలు ఇచ్చి పుచ్చుకొని గణనాథుని వద్ద మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కలకాలం ఆయురారోగ్యాలతో ,అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని నియమ నిష్ఠలతో గౌరీ పూజ చేసుకొని వారి భక్తిని చాటుకున్నారు. గణనాథునికి మంగళ హారతులు ఇచ్చి పూలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గడ్డి కుమారస్వామి,జిల్లా సాయికుమార్ ,రమేష్ ,నక్క మల్లేష్ ,డాక్టర్ చందు ,సంద భరత్ ,గడ్డి నరేష్ ,నక్క హరీష్ మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నెలకొల్పాలి



**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలో మున్సబ్ మెజిస్ట్రేట్ కం జూనియర్ సివిల్ జడ్జి కోర్టును నెలకొల్పాలని జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండల న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వర్తకసంఘం ఫంక్షన్ హాలులో మూడు మండలాల న్యాయవాదులు సమావేశమై ఏకాభిప్రాయంతో తీర్మాణం చేశారు. జమ్మికుంట పట్టణం, మండలం, వీణవంక, ఇల్లందకుంట మండలాలతో కలుపుకుని సివిల్, క్రిమినల్ కేసులు దాదాపుగా 4వేలు విచారణలో ఉంటాయని, ఈ ప్రాంతంలో సివిల్ జడ్జి కోర్టు నెలకొల్పడం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతకు ముందు జమ్మికుంట సీనియర్ న్యాయవాది శేషాల సారంగపాణి ఇటీవల అకాల మరణం గుర్తుచేసుకుని వారి ఆత్మ శాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్‌కుమార్, ఏబూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్‌బాబు, నక్క సత్యనారాయణ, కడార్ల సాంబమూర్తి, మొలుగూరి సదయ్య, నూతల శ్రీనివాస్, కనకం తిరుపతి, రావికంటి మధుబాబు, మొలుగూరి పద్మావతి, మ్యాదరి పద్మలత, జోష్టదేవి, సుకన్య, శ్రీరామ్ శిరీష, అబ్బరవేణి రాజు, వంశీకృష్ణ గూడెపు, యంగల లింగమూర్తి, అప్పని రాజు, పిట్టల రాజేష్, ముంజాల విజయ్, మోరె కళ్యాణ్, గుండ వరప్రసాద్, నవీన్ కుమార్ తదితరులున్నారు.

## విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కరపత్రిక ఆవిష్కరణ



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండల కేంద్రంలో సెప్టెంబర్ 17న నిర్వహించే విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కరపత్రికలు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గొల్లపెల్లి సదాచారి ఆద్వర్యంలో కరపత్రిక ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు మాట్లాడుతూ విశ్వకర్మమయం జగత్ అనే నానుడితో ఈ సృష్టి నడుస్తుందని చెప్పారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని రాష్ట్ర బిసి వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో తొమ్మిది శాతం ఉన్న విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అఖిలభారత విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ, చిగురుమామిడి మండల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు శ్రీరామోజు రాజకుమార్, కరీంనగర్ అర్బన్ అధ్యక్షుడు ఎర్రపెల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ క్యాడర్ శక్తి వంచన లేకుండా పనిచేయాలి

### జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం రఘురాములకోట గ్రామంలో నాయకులతో కలిసి జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఆదివారం రోజున మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ పల్లె పట్టుకొమ్మలు అన్న గాంధీజీ మాటలు నిజం చేసేలా అప్పటి సీఎం కేసీఆర్ కృషి చేశారని పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి పేరుతో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించి పల్లె, పట్టణాలను అభివృద్ధి చేశారు.వైకుంఠదామాలు, చెత్త సేకరణకు ట్రాక్టర్లులు, సిగ్రీయేషన్ షెడ్స్, క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు హరితహారం ద్వారా కోట్ల మొక్కలు నాటరు అని దావా వసంత అన్నారు. ప్రతి గ్రామంలో సీసి రోడ్స్, డ్రైన్స్, తాగునీటి వసతులు కల్పించారు. గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం సిద్దిస్తుందని నమ్మి గ్రామ పంచాయతీల అభివృద్ధికీ, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు నిధుల కల్పన చేసిన ఘనత కేసీఆర్ గారిది అని అన్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యం అంటూ అధికారంలోకీ వచ్చి, ఏందిరా ఈ పాలన, ఎటు పోతుంది తెలంగాణా అనే పరిస్థితి కీ తీసుకువచ్చారు ప్రస్తుతం సర్కార్ అని ఎద్దేవా చేశారు. పల్లెల్లో కనీసం సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించకపోవడంతో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు, మాజీ సర్పంచ్లులు రాజన్న, బుర్ర ప్రవీణ్ గౌడ్, గంగారం, అంజయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, సీనియర్ నాయకులు కమలాకర్ రావు, నాయకులు హరీష్, రాజేందర్, శంకర్, ధర్మయ్య, మారుతి, రంజిత్, రాజేష్, భాగ్య, సత్తవ్వ, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బజరంగ్‌దళ్ యూత్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంధర్బంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ తొమ్మిదిరోజులు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మండపం వద్ద ఏర్పాటుచేసిన లక్కీడ్రాలో పాల్గొని అదృష్టాన్ని భక్తులు పరీక్షించుకోవాలని నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. లక్కీడ్రా రుసుము రూ.25 చెల్లించి డ్రా టోకెన్ తీసుకోవాలని వారు కోరారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూజ అనంతరం తీర్థ ప్రసాదం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు.

## ఘనంగా కుంకుమ పూజ



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కరీంపేట గ్రామంలోని బిసి కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విఘ్నేశ్వర నవరాత్రోత్సవాలలో భాగంగా కుంకుమ అర్చన పూజ నిర్వహించారు. సర్వ మానవ శ్రేయస్సు కోసం గ్రామ పురోహితులు చక్రపాణి సంతోష్ చారి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పూజ కార్యక్రమంలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ చేశారు. అనంతరం వినాయక మండపం వద్ద అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## ఐదో వార్డులో గణపతుల వద్ద అన్నదాన కార్యక్రమం



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** గణపతి నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని ఐదో వార్డులో ప్రతిష్టించిన పలు వినాయక మండపాలను సందర్శించి అన్నదాన కార్యక్రమాల్లో ఐదవ వార్డు కాంగ్రెస్ నాయకులు గుజ్జుల కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు భక్తుల పూజలు అందుకొని ఐదవ వార్డు మరియు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటూ గణపతులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలసాని వెంకటేశం, సంపత్, రవి, తిరుపతి రెడ్డి, పిడుగు సంపత్, లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

## దూదెకుల నూర్ భాషా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/కోరుట్ల:** దూదెకుల నూర్ భాషా సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ఎండీ రహీంపాషా, కార్యదర్శిగా ఎండి అన్వర్, కోశాధికారిగా మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఖుద్దూస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నూతన అధ్యక్షులు రహీం పాషా మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, తాన నియమాకానికి సహకరించినవారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతన సభ్యులను సత్కరించారు.

# 3న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పర్యటన సక్సెస్ చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్:**బిజెపి రాష్ట్ర అధ్యక్షుని హోదాలో మొదటిసారిగా సెప్టెంబర్ 3న కరీంనగర్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న రామచందర్‌రావుకు ఘన స్వాగతం పలకాలని, అనంతరం పట్టణంలోని కొండ సత్యలక్ష్మి గార్డెన్స్‌లో జరిగే పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశంలో మాట్లాడారు. రాంచందర్‌రావు జిల్లా పర్యటనను సక్సెస్ చేయడానికి బిజెపి శ్రేణులు కృషి చేయాలన్నారు. ఆయా ప్రోగ్రాంల ఇంచార్జులు తమ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. బిజెపి పోలింగ్ బూత్ శ్రేణులు బూత్ సమ్మేళన సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలను ఎదుర్కోవడాని సిద్దంగా ఉండి బిజెపి శక్తి చాటి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆరుగ్యారంటీలు, 420 హామల ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, మాజీ మేయర్ సునీల్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, కోమల ఆంజనేయులు, ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు, సీనియర్ నాయకులు కన్నెబోయిన ఓదెలు, మాజీ ఎంపిపి వాసాల రమేష్, జిల్లా ప్రదాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, గుర్రాల వెంకట్‌రెడ్డి, రంగు భాస్కరచారి, ఎండి ముజీబ్, దురిశెట్టి సంపత్, దుబాల శ్రీనివాస్, దండు కొమురయ్య, పుప్పాల రఘు, గుజ్జ శ్రీనివాస్, మాజీ కార్పోరేటర్ కొలగాని శ్రీనివాస్ తదితరులున్నారు.

## విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజలో కటారి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేం ద్రంలో హిందూ స్వరాజ్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న గణపతి నవరాత్రోత్సవాలలో భాగంగా ఆదివారం మాజీ జెడ్పిటిసి ,మాజీ ఎంపీపీ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ ,మాజీ గ్రంథాలయ చైర్మన్ ,జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర రావు విగ్నేశ్వరుడి దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు .తదుపరి గంగపుత్ర సంఘం ,భక్త ఆంజనేయ స్వామి ఆలయం ,ఆర్యవైశ్య సంఘం భవనం ,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా వారిని కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు .అనంతరం ఆయా మండపాలలో ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు .వారి వెంట కిష్టంపేట రమేష్ రెడ్డి ,మద్దూరి నవీన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రెజరీ శాఖలో తోటి ఉద్యోగులకు ఆదర్శంగా రాజయ్య, నర్సింగరావు





**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా ట్రెజరీ శాఖలో అసిస్టెంట్ ట్రెజరీ అధికారులుగా పనిచేస్తూ శనివారం రోజున ఉద్యోగ విరమణ పొందుచున్న చిక్కుడు రాజయ్య, ఒడ్నాల నర్సింగరావులను టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడుతూ వారి భావి జీవితం సుఖ సంతోషాలతో గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండీ. వకీల్, టీజీవో జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, ఉపాధ్యక్షులు విజేందర్, అశోక్, రాజు, విజయ్ కుమార్, టిఎన్జీఓ జిల్లా సహధ్యక్షులు మహమూద్, కోశాధికారి సాహెద్ బాబు, ఉపాధ్యక్షులు రవీందర్, సంయుక్త కార్యదర్శులు రాజేశం, సుగుణాకర్, మధుకర్, ఇంద్రజ, శరత్, చందు, శ్రీనివాస్, మోహన్, రాజేష్, ఖాజా ఫక్రుద్దీన్, యశ్వంత్, రవి, శ్రీనివాస్, నర్సయ్య, రమేష్, భూమేష్, సల్మాన్, అజహరుద్దీన్, రవిబాబు, జామున, రమాదేవి, పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కరించాలి

## సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంటలోని స్థానిక మోత్కులగూడెం దుర్గా కాలనీలో సిపిఎం బృందం ఆదివారం ఇంటింటి సర్వే నిర్వహించి పలు సమస్యలను గుర్తించారు. ఈసంధర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా స్థానిక సమస్యలు పరిష్కరించడం లేదని దుర్గాకాలనీలోని డ్రైనేజీ సౌకర్యం సరిగా లేక ఇళ్ల లోకి మురుగునీరు వచ్చి పందులు,కుక్కలు, దోమలకు ఆవాసాలు మారి కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలనీలో నీటి నిల్వ ఉండడం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, మున్సిపల్ అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఖాళీస్థలాలు ఉండడం వల్ల చెట్లు, మురికి నీరు చేరి దుర్గంధం వస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇచ్చిన హామీల మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు తక్షణమేఇవ్వాలని, నగరంలోని రోడ్లు, డ్రైనేజీలు బాగు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో సిపిఎం ఆద్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరు కిషోర్ కుమార్, రాజకుమారి కన్నం, సదానందం తదితరులున్నారు.

## నిరంతర కృషితోనే ఉన్నత శిఖరాలు



**ప్రజాపక్షం/కరీంనగర్:**నిరంతర కృషితోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని ఎస్ ఆర్ విద్యా సంస్థల కరీంనగర్ జోనల్ ఇంచార్జీ తిరుపతి అన్నారు. స్థానిక జ్యోతి నగర్ లోని ఎస్ ఆర్ జూనియర్ గర్ల్స్ కాలేజీలో ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జీ తిరుపతి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను చేరేందుకు విద్యార్థులు ప్రణాళికతో సాగాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జోనల్ ఇంచార్జీ తిరుపతి, డీన్ అశోక్ రెడ్డి, ప్రిన్సిపల్ పద్మ,ఇతర ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# ఎరుకుల ఆత్మగౌరవం పోరా జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం /జమ్మికుంట:**జమ్మికుంట పట్టణంలోని ఎస్సీకాలనీలో ఎరుకల కులస్తుల ఆత్మగౌరవ పోరాట జెండాను ఆదివారం ఎరుకల సంఘం నేత తిరుపతి శ్రీనివాస్ ఆవిస్కరిచారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదుల దోపిడీలను మానసిక వైద్యులైన ఎరుకల తెగలు పసిగట్టి తమ అడవిపందులను కొల్లగొట్టడానికి చేస్తున్న కుట్రలను తెలుసుకుని వా రిపై బాణాలను ఎక్కు పెట్టడానికి సిద్ధమైన సంధర్భంలో ఎరుకల తెగలపై క్రిమినల్ ట్రైబ్స్ అనే నిర్బంధ చట్టాన్ని పెట్టి శారీరకంగా,మానసికంగా హింస్తి ఎరుకల జాతి ప్రజలు అంటేనే భయంకరమైన తెగగా సమాజానికి ప్ర చారం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు తిరుపతి, సమ్మయ్య, రేవెల్లి బు చ్చయ్య, తిరుపతి, రాజమౌళి, రేవెల్లి రాజయ్య, కెంసార పు తిరుపతి, కేతిరి సంజీవ్ కుమార్, లోకిని రాజయ్య, రే వెల్లి శ్రీనివాస్, లోకిని చిన్నరాజయ్య, శంకర్, రవి, వెంకటేష్, ,పల్లకొండ రాజ్‌కుమార్, తిరుపతి, ఎల్లస్వామి, కుర్ర రాజు, యూత్ అధ్యక్షుడు లోకిని రాజేష్,ఉపాధ్యక్షులు రేవెల్లి మహేష్, కోశాధికారి రేవెల్లి సతీష్, సంయుక్త కార్యదర్శి ఉండాది అనిల్, రేవెల్లి అంజి, ప్రచార కార్యదర్శి రేవెల్లి బాలు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు నగదు అందజేసిన పద్మశాలి సేవ సంఘం



**ప్రజాపక్షం/కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సిరిసిల్ల సురేష్ అధ్యక్షతన ఆదివారం కొడిమ్యాల ఎస్ఐని పద్మశాలి భవనంలో సన్మానించడం జరిగింది. నాచుపల్లి గ్రామంలోశాంతిభద్రతల పరిరక్షణ భాగంలో కుల సంఘం నుంచి 3000 రూపాయలు సీసీ కెమెరాలకు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కుల సభ్యులు గంగాధర్, గోపి, మదయ, మురళి, మోహన్, చంద్రమౌళి, దేవరాజం, గణేష్, లక్ష్మీ రాజం, గంగాధర్, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

## ఫ్రెండ్లీ మహిళల గోరింటాకు సందడి



**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్‌లోని గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవాసమితి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో ఫ్రెండ్లీ మహిళల గోరింటాకు సందడి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం దుర్గామాత ఆలయంలో మహిళలను ఒక చోట కలిసి గోరింటాకు పెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు. శ్రీ దుర్గామాత సన్నిధిలో మహిళలందరం గోరింటాకు పెట్టుకొని అమ్మవారిని ప్రార్థిస్తు, ప్రతి ఇంట్లో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గాదేవి అనుగ్రహంతో ఆశీస్సులతో పసుపు కుంకుమలతో నిత్యం సౌభాగ్యంగా ఉండాలని దీవించాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని మహిళలు పేర్కొన్నారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

## వినాయకుని దర్శనంచేసుకున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం జనగామ లోని యాదవ నగర్ లో బస్తీ వాసులు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను చాలా ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని, డివిజన్ ప్రజలందరికీ ఆరోగ్యాన్ని, సంతోషాలను కల్పించాలని ఆ దేవుడి దీవేనలు ఉండాలని కోరుకుంటూ బస్తీ వాసులకు నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దోరగండ్ల మల్లయ్య, సిపిఐ గ్రామ కమిటి నాయకులు అర్కటి శ్రీనివాస్ తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**ఆశా కార్యకర్తలను కరీంనగర్ రూరల్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. కరీంనగర్ రూరల్ మండల ఆశా కార్యకర్తలు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాలో పాల్గొనుటకు వెళ్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించరేమి?

**ప్రజాపక్షం/జన్నారం :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పిఆర్‌సిని ప్రకటించి అమలు చేయాలని, ఎస్‌సి,ఎస్‌టి ఉపాధ్యాయుల నియమకాల్లో అనుసరిస్తున్న రిజర్వేషన్లను, పదోన్నతులను అమలు చేయాలని ఎస్‌టి,ఎస్‌సి టిఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు జాడి రాజన్న డిమాండ్ చేశారు. జన్నారం మండల కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ క్రియేషన్స్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. క్యాడర్లలో సరిపడు ఉపాధ్యాయులు ఉన్నారనే సాకుచూపి రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని ఎస్‌సి,ఎస్‌టి టిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని, పెండింగ్ డిఎలను వెంటనే చెల్లించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను అమలు చేయాలని అన్నారు. జిఒ నెం.317 వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరిని, వారి వారి సొంత జిల్లాలకు పంపించాలన్నారు. ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, వివిధ రకాల బిల్లలను వెంటనే విడుదల చేయడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇంటీవల పదోతన్నతి పొందిన రామటెంకి శ్రీనివాస్‌ను సంఘ పక్షాన సన్మానం చేశారు. నాయకులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాదావత్ ప్రకాష్ నాయక్, జిల్లా అధ్యక్షులు రామటెంకి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తుగూరు గోపాల్, నాయకులు జాడి ధర్మయ్య, శంకర్, యూటిఎఫ్ దండపల్లి మండల అధ్యక్షుడు రత్నం తులపతి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ



**ప్రజాపక్షం/మందమర్రి :** సింగరేణి ఉద్యోగుల సంక్షేమసంఘం (రిజి.నం.7856/2001) సెంట్రల్ కమిటి ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా కమిటి ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఏరియా అధ్యక్షుడిగా బానోత్ రాము (డివై ఎస్‌ఇ సివిల్), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సపవట్ అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భుక్య ప్రవీణ్‌లను ఎన్నుకున్నట్లు సెంట్రల్ కమిటి ప్రెసిడెంట్ దరావత్ పంతులు ప్రకటించారు. కొత్త కమిటి పదవీకాలంమూడుసంత్సరాలు ఉంటుందని తెలిపారు. సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసే వారిని ఎన్నుకోవడంపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోడ వీరన్న, వైస్ ప్రెసిడెంట్ కునుసోత్ తారాచంద్, ఏరియాలైజనింగ్ ఆఫీసర్ బాబుజాదవ్, ఏరియా సెక్రటరి ధారవత్ తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, ట్రెజరర్ బాలకృష్ణ, జాయింట్ సెక్రటరి శ్రీనివాస్, సింగరేణి ఉద్యోగులున్నారు.

## గోదావరి పుష్కరఘాట్‌కు దారి ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/ముధోల్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన వ్యవసాయ రోడ్లతో పాటు గోదావరి నది పుష్కర ఘాట్,నదికి ఆనుకుని ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ఇంటెకశ్రీ వెల్ కి వెళ్ళే దారిని సైతం నిర్మించాలని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రావుల శ్రీవివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఆష్టా గ్రామంలో పంట పొలాలకు వెళ్ళే ప్రధాన రోడ్డు గోదావరి నదికి అనుకుని ఉండడంతో వరదకు పూర్తిగా ధ్వంసమై పంట పొలాల్లో నీరు చేరడంతో కొన్ని వందల ఎకరాల్లో చేతికొచ్చిన సోయాపంటతో పాటు పత్తి పంట సైతం నీట మునిగిందని తెలిపారు.గోదావరి నది నీరు సైతం ఇదే మార్గాన ఆయా పంట పొలాలకు పారుతూ సాగుకు నీరందేదని గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా పూడ్చుకుపోయింది.పేర్కొన్నారు.ఈ రోడ్డు వెంబడే రాకపోకలు కొనసాగిస్తూ ఎంతోమంది మత్స్యకారులు జీవనోపాధి కొనసాగించే వారని అలాంటి వారికి ఇప్పుడున్న పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో వారి జీవనోపాధికి తీవ్ర నష్టం వాటిల్లిందని వెల్లడించారు.అదేవిధంగా ధ్వంసమైన పుష్కర ఘాట్,లిఫ్ట్ ఇరిగేషన్ ఇంటెక్ వెల్ కి వెళ్ళే దారి సైతం ధ్వంసం కావడం తీరని నష్టమేనని తెలిపారు.నీటి పారుదల శాఖ సిబ్బంది,ఉన్నతాధికారులు జరిగిన నష్టంపై నివేదిక తయారు చేసి సమస్య పరిష్కారానికి మార్గం చూపాలన్నారు.జరిగిన నష్టంపై మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ నారాయణ రావు పటేల్,జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి దృష్టికి తీసుకెళిల సమస్య పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని నాయకులు రావుల శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో బొంగు సాయిలు,బొప్పారం ముత్యం రెడ్డి,గున్నక్కల పోషెట్టి,గొండ్ల పోశెట్టి,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న వినాయకుని మంటపాలు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన వారు, అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు అమెరికాలోని న్యూజెర్సీ నగరంలో వినాయక నిమజ్జనం ఉత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉద్యోగ ఉపాధి కోసం ఇతర దేశాల్లో నివాసముంటున్నప్పటికిని భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోకుండా అన్ని పండుగలు నిర్వహిస్తున్న ప్రవాసాంధ్రులు వినాయక నవరాత్రి ఉత్సవాలను కూడా వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌తో పాటు చుట్టు పక్కల జిల్లాలకు చెందిన తెలంగాణ వాసులు ఉంటున్న కాలనీలో గడిచిన ఐదు రోజులుగా వినాయక ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా మండపాలని ఏర్పాటు చేసి, విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించి వినాయక ఉత్సవాలని నిర్వహిస్తున్నారు. అచార్యులు శిరశిన హాల్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రతిరోజు నిత్య పూజలను నిర్వహించి, కాలనీవాసులందరికీ ప్రసాదాలను పంచిపెట్టారు. శనివారం రాత్రి వినాయకునికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. పిల్లలు భక్తి గీతాలు ఆలపిస్తూ డాన్సులు చేస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలందరూ కూడా ఉత్సహంగా ఉత్సవాల్లో పాల్గొని తమ భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. వినాయక స్తోత్రాలను చక్కగా తెలుగును మర్చిపోకుండా తెలుగులో చదువుతూ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సర్వత్రా భక్తి శ్రద్ధలతో గణపతి మంటపాల వద్ద అన్నదానాలు



**ప్రజాపక్షం/తాండూర్ :** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని తాండూర్ బస్టాండ్ ఏరియాలో గల శ్రీ గణేష్ భక్త మండలి మండపం వద్ద కొలువు దీరిన గణనాథుడికి ఆదివారం ఆ కాలనీ చెందిన భక్తులు 135 రకాల ప్రసాదాలను తయారు చేసుకొని వచ్చి ఆ ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా గణనాథుడుకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూర్ మంలడ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వినాయక ఉత్సవాల సందర్భంగా నిర్వామకులు వినాయకుడిని బాల రాముడు (రామ్ లల్లా) రూపంలో విగ్రహాన్ని ప్రతిష్టించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో గత పన్నెండు సంవత్సరాల నుండి ఆనవాయితీగా ప్రతీసంవత్సరం మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే పూజించడం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా మట్టితో తయారు చేసిన బాల రాముడి రూపంలో ఉన్న గణనాథుని పూజించడం కొరకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి రావడం జరుగుతుంది.

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం మండలంలోని రాజురగ్రామంలో గ్రామ పెద్దలతో గ్రామ వీడిసి సభ్యులతో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో యువకులతో గ్రామంలో ఎస్సై అశోక్ సమావేశం ఏర్పాటు చేసి వినాయక నిమజ్జనం ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని యువత మద్యానికి దూరంగాఉండాలని తెలియజేశారు.వీడీసీ చైర్మన్ ముత్త గౌడ్,లింగన్న,మహేందర్ పోలీస్ సిబ్బంది, యువకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మామడ :** మామడ మండలం కొరటికల్ గ్రామంలోని మార్కండేయ మందిరం వద్ద వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం మండప ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పద్మశాలి యువకులు,మార్కండేయ మందిరం కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు,యువతి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లాలోని పలు వినాయక మండపాల వద్ద ఆదివారం అన్నదానాలు జోరు కొనసాగాయి. వినాయకులను ప్రతిష్టించి ఐదవ రోజు నేపథ్యంలో ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని కేశవనాథ ఆలయంలో బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సిద్ధి వినాయక నగర్‌లో, రాజంపేట, కంచుకోటలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అదే విధంగా జిల్లా కేంద్రంలోని దస్నాపూర్‌లో ప్రతిష్టించిన వినాయకుని వద్ద పూజలు నిర్వహించారు.

### గణపతి నిమజ్జనోత్సవం..




**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని జి.డి.ఆర్ మెమోరియల్ కృష్ణా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ గణపతి నిమజ్జనోత్సవం ఘనంగా జరిగింది. గణపతిని ఆదివారం ఉదయం 11 గంటలకు ఆసుపత్రి అధిపతి డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ కుటుంబ సమేతంగా గణపతి పూజా కార్యక్రమం నిర్వహించారు. గణపతిని గడ్డెన్న ప్రాజెక్టుకు మేళ తాళాలతో,బ్యాండ్ బాజాలతో నృత్యాలు చేస్తూ తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. బైంసా డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎర్ర దామోదర్ రెడ్డి,స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ దీపా జాదవ్, ప్రీతం, సూర్యకాంత్ రెడ్డి, సుమల,ఆసుపత్రి అకౌంటెంట్ జాధవ్ పుండలిక్‌రావు పాటిల్,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



**తానూర్:** మండలంలోని కోలూర్,సింగన్గావ్,వడ్గవ్,గ్రామాలతో పాటు 15 గ్రామలలో వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం వినాయక మండపంలో నిర్వాహకులచే ప్రత్యేక పూజలు,చేసి,వినాయక మండపం వద్ద లడ్డు వేలంపాటను నిర్వహించారు.సాయంత్రం 5 గంటలకు గ్రామాలలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.మాజీ సర్పంచ్ సంతోష్ పటేల్,మాజీ ఆప్షన్ మెంబర్ గోవింద్ రావ్ పటేల్, డి.నాగేష్, విట్టల్, నాగేష్ పటేల్,గ్రామస్తులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ధర్మోరా, శెట్పల్లి తదితర గ్రామాలతో పాటు మోర్తాడ్ మండల కేంద్రంలో ఆదివారం రోజు వినాయక మండపాల వద్ద అన్నదానాలు నిర్వహించారు. మోర్తాడ్‌లో పద్మశాలి సంఘం, రజక సంఘం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అంతకుముందు మండపాల్లోని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి గీతాలు ఆలపించారు.

# జాతీయ పతాక ఆవిష్కరణ ఐక్యతకు ప్రతీక



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రిలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ప్రతీ నెల చివరి ఆదివారం రోజున జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ఆనవాయితీగా వస్తుందని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు హాఫీజ్ ఉర్ రెహమాన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయత భావాన్ని ప్రతీ పౌరుడిలో నింపేందుకు, కుల మతాలకు అతీతంగా సమాజంలో ఐక్యతను పెంపొందించేంపదకు పతాక ఆవిష్కరణ దోహదపడుతుందని తెలిపారు. జాతీయ పతాకం దేశభక్తి ప్రతీకగా, గర్వకారణంగా సమాజాన్ని కలిపే శక్తిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్తుకు సుదర్శన్ రావు, సేవాదళ్ మందమర్రి టౌన్ అధ్యక్షులు సొత్తుకు ఉదయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఆలం శంకర్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మాయా తిరుపతి యాదవ్, మైనార్టీ టౌన్ అధ్యక్షులు జమీల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సుకూర్, కాంగ్రెస్ నాయకులు బండి శంకర్ గౌడ్, విజయ్, వీరన్న, రాయమారపు కిరణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి మార్కెట్ లోకి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం బి1 వద్ద, కాంగ్రెస్ పార్టీ, యూత్ పార్టీ, సేవాదళ్ ఎన్ ఎస్‌యూఐ నాయకుల ఆద్వర్యంలో ఎంపి వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ వందేభారత్ రైలు మంచిర్యాల స్టేషన్‌లో ఆగేలా చేయడంలో ఎంపి వంశీకృష్ణ చేసిన కృషి ఫలించిందని, ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష నెరవేరిందని అన్నారు. కాంగ్రెస్ నేత మంద తిరుమలరెడ్డి మాట్లాడుతూ రైల్వే శాఖతో నిరంతర చర్చల ద్వారా శనివారం నుంచి రైలు ఆపివేత అమలు లోకి రావడం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయమారపు కిరణ్, నేరటి వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు హాఫీజ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్, కనకంరాజు, ఖలీల్, బండి శంకర్, రమేష్, విజయ్, వీరన్న, మహంత్, అర్జున్, యూత్ కాంగ్రెస్ నాయకులు మాయ తిరుపతి, రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వాడీ వరద బాధితులకు చేయూత



**ప్రజాపక్షం/నిజామాబాద్‌రూరల్:** రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండలం వాడీ గ్రామం ఇటీవల భారీ వర్షాలతో తీవ్ర నష్టం చవి చూసిన విషయం తెలిసిందే.ఆదివారం సిరికొండ మండలం చిన్నవాల్గోట్ గ్రామానికి చెందిన శ్రీ రామ సేన విఘ్నహర్త మండలి సభ్యులు బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. వారు స్వయంగా గ్రామానికి చేరుకుని అవసరమైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సాయంతో వాడీ గ్రామప్రజలు ఆనదాన్ని వ్యక్తం చేస్తూ విఘ్నహర్త మండలి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## చూస్తున్న చిత్రం ఒకటి.. కోణం మరొకటి!



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఈ చిత్రం ఒకటి కోణం మరొకటి. ఈ చిత్రం చూడండి. ఏం కనిపిస్తుంది. పేద వారు నిత్యావసర సరుకులు తీసుకున్నట్టు ఉన్న ఈ ఫొటోలో అసలు కోణం వేరు. వివరాల్లోకి వెళితే ధర్పల్లి మండలం నడిమి తండా, వాడీ, బీరప్ప తండా, ఒడ్డెర కాలనీ గ్రామాలకు వరద ముచ్చేత్తింది. పైన ఉన్న ముత్యాల వాగు తెగిపోవటంతో వరద నీరు గ్రామంలోకి పంట పొలాల్లోకి నిమిషాల్లో చేరి అన్ని ఊడ్చుకుపోయింది. చెట్టు పుట్ట ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నారు. బాధితులకు సాయమందించడం కోసం ఎంపీ అరవింద్ ఫౌండేషన్ ద్వారా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందించగా అన్ని సర్వం కోల్పోయి ఇలా పేదవాళ్ల సరుకులు తీసుకునే పరిస్థితి రావటం గుండెలను పిండేసింది. మహిళలు అంత ఇలా బోరున విలపిస్తున్న ఈ చిత్రం ప్రతిఒక్కరి హృదయాలను కదిలించింది.

## ప్రపంచానికే జగద్గురువు భారత్



**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** ప్రపంచానికే జగద్గురువు భారత్ అని ఆచార్య శ్రీధరానంద భారతీ స్వామి, ఆచార్య పునీతానంద స్వామిజీలు ప్రవచించారు. ఆదివారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భీమ్‌గల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నెలకొల్పిన గణేష్ మండలి యూత్ అసోసియేషన్ గణేష్ మండలి వద్ద అధ్యాత్మిక ప్రవచకనకర్తలచే 5వ రోజు ఆదివారం సత్సంగాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన వక్తలు శ్రీధరానంద భారతీ స్వామి, వేద పునీతానంద భారతి స్వామిజీలు తమ ఆధ్యాత్మిక ప్రవచనంలో మాట్లాడుతూ భారత్ ప్రపంచానికే జగద్గురువు. మాతృ శక్తి చాలా గొప్పది. సంస్కారాన్ని బాల్యం నుంచే పిల్లలకు నేర్పాలని, సంస్కారానికి నిలయంగా దేశం బాసిల్లుతుందన్నారు. వినాయక తత్వాన్ని తెలుసుకోవాలని, వినాయక తత్వాన్ని అలవర్చుకుని ఆచరించాలన్నారు. కార్యక్రమంలో రాజేశ్వర్, భూమేశ్వర్, గంగసాయన్న, హరికృష్ణ, శ్రీధర్, విజయ్, మణిదీప శ్రీనివాస్, ప్రశాంత్, సాయిరాం, నరేష్, శేఖర్, సాగర్, అశోక్‌లతో పాటు విద్యానగర్ గణేష్ మండలి యూత్ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## బీడి కార్మికులకు జీవనభృతి అమలు చేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికులకు జీవన భృతిని అమలు చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేశ్వర్, వెంకట్‌లు అన్నారు. ఆదివారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోట గల్లీ యూనియన్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వర్, వెంకటి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్ అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా జీవనభృతిని ఇస్తానని జీవనభృతి రాని వారికి అందరికి చేయూత పథకం కింద నెలకు 4 వేలు ఇస్తానని హామీనిచ్చి 20 నెలలు గడుస్తున్నా మాట నిలబెట్టుకోకపోవటం బీడీ కార్మికులను మోసం చేయడమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపు బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం కట్ ఆఫ్ డేట్‌ను తొలగించి ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీలు చేసే ప్రతిఒక్కరికి జీవనభృతి 2 వేలు ఇవ్వాలని, చేయూత పథకం కింద 4 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ కార్మికులకు అందరికి రాజీనామాలు చేసిన తర్వాత ఇచ్చే పెన్షన్ 9 వేలకు పెంచి ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేని యెడల స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్, మల్లేష్, కిషన్, లాలయ్య, వసంత, లక్ష్మి, అంజమ్మ, లక్ష్మి ,ఇంతియాజ్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

## పంటల పరిశీలన

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆదివారం టిపిసిసి ఉపాధ్యాక్షురాలు ఆత్రం సుగుణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధితులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎడతెరిపి లేకుండా కురిసిన వానలతో అతలాకుతలమైన జన్నారం మండలంలోని తిమ్మాపూర్, రాంపూర్, తపాలాపూర్, తదితర గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించామని అన్నారు. ఇంటింటికి వెళ్లి బాధితులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నామన్నారు. ఎవరు ఆందోలన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు, దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం జిల్లాకు రూ. కోటి చొప్పున సిఎం రేవంత్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు. నాయకులు చిందం చంద్రయ్య, ప్రదీప్, కోవా శాంతయ్య, గుగులావత్ రవి, కనక వెంకటేష్, గుండా లచ్చయ్య కోవా భూమయ్య, శంకరయ్య, జాడి రాజన్నఉన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడి మృతి

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండల కేంద్రంలోని పాత పొనకల్ గ్రామానికి చెందిన దుమల్ల రాజ్‌కుమార్ జగిత్యాల జిల్ల నేరేళ్ల బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుల కథనం ప్రకారం జగిత్యాల పట్టణంలో బంధువల ఇంటిలో ఓ కార్యక్రమానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో నేరేళ్ల గ్రామ శివారు బ్రిడ్జి వద్ద జూన్ 16న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి 75 రోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందాడని అన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు.

## గుండెశస్త్రచికిత్స కోసం తరలింపు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** గుండె శస్త్ర చికిత్స కోసం జిల్లా నుంచి పిల్లలను సిద్దిపేటకు తరలించినట్లు ఆర్బిఎస్ కే నోడల్ ఆఫీసర్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా వైద్యాధికారి సీతారాం ఆదేశాల మేరకు కలెక్టరేట్ నుండి 10 మంది పిల్లలను వారి తల్లి దండ్రులతో కలిసి బస్సులో తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 21న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన గుండె వ్యాధుల నిర్ధారణ పరీక్షలలో నిర్ధారించిన 25 పిల్లలో మొదటి విడతతో 10 మంది పిల్లలను శస్త్ర చికిత్స నిమిత్తం ప్రత్యేక బస్‌లో సిద్ధిపేట కి తరలించడం జరిగిందన్నారు. వైద్యురాలు సుమంగళి, సోషల్ వర్కర్ వినోద్ తదితరులు ఉన్నారు.

## పశువుల కాపరిగా మారిన సఫాయి కార్మికులు

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలంలోని ప్రధాన రహదారులు పశువుల పాదసంచారణ కేంద్రాలుగా మారాయి. ఎన్నిసార్లు హెచ్చరికలు చేసినా, కౌన్సిలింగ్ ఇచ్చినా పశువుల యజమానులు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు రోజూ ప్రాణభయంతో రోడ్లపై ప్రయాణిస్తున్నారు. రాత్రింబవళ్లు రోడ్లపై తిరుగుతున్న ఆవులు, ఎద్దులు, దూడలు వాహనదారులకు తిప్పలు పెడుతుండగా ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను అదుపు చేసేందుకు గ్రామ పంచాయతీ అధికారులు ఒక విచిత్ర నిర్ణయం తీసుకున్నారు. ప్రతీరోజూ సఫాయ కార్మికులకు రహదారులపై ''పశువుల కాపరిగా'' నిలబెట్టి పశువులు రాకుండా అడ్డుకోవాలని ఆదేశించారు. ప్రజల కోసం రోడ్లపై చెత్త శుభ్రం చేసే కార్మికులే ఇప్పుడు పశువులకూ కాపలాదారులుగా మారి విధులు నిర్వర్తిసున్నారు. ప్రజలు తీనిపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల పూర్తిస్థాయి నిర్లక్ష్యం. పశువుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, కార్మికులను కాపలాగా నిలబెట్టడం ఎక్కడి న్యాయం ? ఈ విధంగా కొనసాగితే ఎవరైనా ప్రాణాలు కోల్పోతే దానికి బాధ్యత ఎవరిది ? అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. స్థానికులు పశువుల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జరిమానాలు విధించాలని డిమాండ్ చేస్తున్నారు.

## గణేష్ శోభాయాత్రకు రూట్‌మ్యాప్

**ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్:** గణేష్ నిమజ్జనాన్ని ఆహ్లోదకరమైన భక్తి వాతావరణంలో జరగటానికి అన్ని గణేష్ మండలి నిర్వాహకులు, భక్తులు, ప్రజలు సంబంధిత రూట్‌మ్యాప్‌ను పాటించాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. ఆదివారం కమిషనర్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. 6వ తేదీన నిజామాబాద్ నగరంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా రూట్ మ్యాప్‌ను పోలీసు కమిషనర్ వెల్లడించారు. వినాయక విగ్రహాలు 8 ఫీట్ల కన్న తక్కువ ఎత్తుగలవి, గణేష్ విగ్రహం 8 పీట్ల లోపుగల విగ్రహాలను పాత రూటు ప్రకారంగా అనగా నెహ్రూపార్కు, అర్సాపల్లి, జాన్కంపేట్, నవీపేట్, మీదుగా బాసరకు వెళ్ళవచ్చును. 8 ఫీట్ల కంటే ఎక్కువ ఎత్తుగల వినాయక విగ్రహాలు జాన్కంపేట్‌లో బ్రాడ్ గేజ్ రైలు హైటెన్సన్ రైల్వే లైన్ ఉన్నందున 8 ఫీట్ల కంటే ఎక్కువ ఎత్తుగల వాహనాలు వెళ్లడం నిషేదించినట్టు పేర్కొన్నారు.

# రాహుల్ వ్యాఖ్యలపై సర్వత్రా నిరసన వెల్లువ





**ప్రజాపక్షం/తాండూర్ :** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పట్ల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం మండల ఐబి కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని తల్లి పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, రాహుల్ గాంధీ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నామని, లేని యెడల బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. బిజెపి మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి మహిధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, చిలువేరు శేషగిరి, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల కోశాధికారి రాచర్ల సురేష్, సిద్ధం మల్లేష్, ఆవుల చందు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రాంచంద్ర రావు పిలుపు మేరకు బిజెపి నాయకులు రాహుల్ గాంధి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగేల నాగేశ్వర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జునరావులు మాట్లాడుతూ బీహార్‌లో కాంగ్రెస్ పాదయాత్రలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడి తల్లి మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.మోడిపై వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని, నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. దేశం అభివృద్ధి చెందుతుందంటే నరేంద్ర మోడీ కృషితోనేనన్నారు. బిజెపినాయకులు కోట్నాక విజయ్‌కుమార్,సుంకరిపెంటన్న,కోటవిజయ్, రుకుమ్ ప్రహలద్, మాటూరి జయరాజ్ పాల్గొన్నారు.

## నిర్మల్‌లో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష నిమజ్జన మహోత్సవం శాంతియుతంగా,విజయవంతంగా పూర్తి కావడానికి అవసరమైన ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీహరిరావు ఈ రోజు బంగాలపేట్ చెరువు వద్ద స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నిమజ్జనం సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువు వద్ద సరైన లైటింగ్,తాగునీరు వంటి వసతులు కల్పించాలని,భక్తుల భద్రతకు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.అలాగే నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ నియంత్రణ ఉండేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు శాంతి,సామరస్యం,ఉత్సాహంతో గణేష్ నిమజ్జనంలో పాల్గొనాలని,ముఖ్యంగా యువత భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని శ్రీహరిరావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అందరి సహకారం అవసరమని ఆయన అన్నారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా మాజీ లైబ్రరీ చైర్మన్ ఎర్రవొత్ రాజేందర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి,ఆత్మ చైర్మన్ కొండ్రు రామ్ రెడ్డి,శ్రీనివాస్, కుదుకలా శ్రీకాంత్,పద్మకర్,లింగారెడ్డి,గంగోని బురాజ్, పుదారి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్




**ప్రజాపక్షం/నేరడిగొండ :** పత్తి పంటలో అంతర పంటగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గోవింద్పూర్ గ్రామంలో రాథోడ్ విజేష్(39) తన పత్తి పంట మధ్యలో 23 గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు ఆయన పంట పొలంలో సోదాలు చేయగా గంజాయి మొక్కలు దొరికాయని సుమారు ఒకటి నుండి ఒకటిన్నర అడుగుల ఎత్తు వరకు ఉన్నాయని వాటి విలువ 1,15,000 గా ఉంటుందని అంచనా వేశారు.మొక్కలను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి రిమాండ్ పంపడం జరిగిందని తెలిపారు.చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరు చేసిన చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఇటువంటి చర్యలకు ఎవరు పూనుకోకూండదని ఇంకా ఎక్కడైనా ఇటువంటి కార్యకలాపాలు గురించి తెలిస్తే సమాచారం తెలపాలని కోరారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల ఐక్యతను చాటాలి

### సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సి.పి.యస్ ఉద్యోగుల సంఘంతో పాటుగా తెలంగాణ ఉద్యోగుల జె.ఏ.సి,పి.ఆర్.టి.యు ఉపాధ్యాయ సంఘం రాజధాని లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని,ఈ కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయాల్సిన భాధ్యత ఉద్యోగ,ఉపాధ్యాయులపై ఉన్నదని సి.పి.యస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు పేర్కొన్నారు.అదే విధంగా జిల్లాలో కూడా నిరసన కార్యక్రమాఉ చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిందని,తదనుగుణంగా వెంటనే ముఖ్యమంత్రి సి.పి.ఎస్.రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ విధానం తో రెండు లక్షల పై చిలుకు మంది ఉద్యోగ,ఉపాధాయుల సామాజిక,ఆర్థిక భద్రతకు ముప్పువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.సి.పి.ఎస్ రద్దు చేస్తే ఏటా 3000 కోట్ల రూపాయలు ఆదా అవుతాయని ఆయన స్పష్టం చేశారు.కుటుంబ పెన్షన్ జి.ఓ.కు సవరణ చేసి బేషరతుగా ఇవాలని కోరారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల ఐక్యతను చాటాలన్నారు.

## డబ్బులు ఎవరికి ఇవ్వలేదు

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ కేంద్రంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన నర్సారెడ్డి అనే రైతు నాలా కన్వర్షన్ కొరకు ఎవరికి డబ్బులు ఇవ్వలేదని బిజెపి నాయకుడు కొండాపురం చిన్నారెడ్డికి ఇచ్చినట్టు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని ఆదివారం ఆయన కొట్టిపారేశారు. కొండాపురం చిన్నారెడ్డికి నాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** రానున్న పంచాయతీ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త ముందుకు సాగాలని మహ్మద్‌నగర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. ఆదివారం మహ్మద్‌నగర మండలకేంద్రంలోని సొసైటీ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు ప్రతీ కార్యకర్త, నాయకుడు పార్టీ గెలుపుకు ముందుండి నడిపించాలని సూచించారు. కలిసికట్టుగా ఉండి పార్టీ గెలుపే ముఖ్యంగా సాగాలని కోరారు. మండల నాయకులు రమేష్‌యాదవ్, లోక్యానాయక్, సవాయిసింగ్, నాగభూషణంగౌడ్, ఆకాష్, గొట్టం నర్సింలు, ఇఫ్తాకర్, కాలిక్, తాటిపల్లి సరస్వతి, పంచాయతీల కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం /నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 2018 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు అక్షర పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. అందరు తమ వ్యక్తిగత విషయాలు, ప్రస్తుతం ఏమి చేస్తుంది వివరించారు. అధ్యాపకులు అందరికి అభినందనలు చెప్పారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అందజేత

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** పోగొట్టుకున్న మూడు సెల్‌ఫోన్లను సెంట్రల్ ఎక్కువైట్మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ పోర్టల్ ద్వారా సేకరించి స్తానిక పోలీసు స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ ఆదివారం బాధితులు శ్రీనివాస్, గంగాధర్, లింగమాచారిలకు అందజేశారు. ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ చనవాణులు పోగొట్టుకున్న వారు ఆందోళన చెందవద్దని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే సిఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## గ్రామ దేవతల ముందర పిల్లుల బలి కలకలం

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మండలంలోని మిర్దాపల్లి గ్రామంలో గ్రామదేవతల ముందర పిల్లుల బలి కలకలం రేపింది. గ్రామంలోని గణేష్ మండపం ముందర ఒక పిల్లిని బలిచ్చి రక్తాన్ని గణేష్ విగ్రహంపై చల్లారు. మరో ప్రాంతంలో కొత్త పోషవ్వల ఆలయ ఆవరణలో నాలుగు గుడుల ముందర నాలుగు పిల్లులను బలి ఇచ్చి రక్తాన్ని విగ్రహ మూర్తుల మీద చల్లారు. ఉదయం ఆలయాలను శుభ్రపరచేందుకు వచ్చిన వ్యక్తి పిల్లుల బలిని చూసి ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషయాన్ని గ్రామాభివృద్ధి కమిటి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ విషయం గ్రామంలో వ్యాపించింది. గ్రామస్తులు ఆలయానికి తరలివచ్చి జరిగిన విషయంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం గ్రామాభివృద్ధి కమిటి సీరియస్‌గా తీసుకున్నారు. జరిగిన విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్ళారు. గుర్తుతెలియని వ్యక్తిపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అడవి పంది దాడిలో ఒకరికి గాయాలు

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** అడవి పంది దాడిలో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం పెంచికల్‌పేట్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన దుకుంట నారాయణ తన పత్తి చేనులో పనుల నిమిత్తం వెళ్లగా పిల్లలతో కూడిన అడవి పంది అతని పై ఒక్క సారిగా దాడి చేసింది. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో హుటాహుటిన కాగజ్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ దాడిలో నారాయణ మోకాళ్లకు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి.

# గోదావరిలో కొట్టుకుపోయి సురక్షితంగా బయటపడ్డాడు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిలో కొటుకుపోయిన రైతుకూలీ ప్రాణాలతో బయటపడ్డాడు.ఈ ఘటన ఖానాపూర్ మండలంలోని బాధనకుర్తి గ్రామంలో జరిగింది.కడెం మండలం ధర్మాజీపేట్ గ్రామానికి చెందిర మల్లయ్య వ్యవసాయ కూలీపని కోసం గత 20 సంవత్సర కాలం క్రితమే ఖానాపూర్ మండలం బాధనకుర్తి గ్రామానికి వలస వచ్చి నివాసముంటున్నాడు.ఆదివారం గ్రామ సమీపంలోని గోదావరి నది వద్దకు వెల్లిన మల్లయ్య ప్రమాదవశాత్తూ గోదావర నదిలో పడి ప్రవాహానికి కోట్టుకుపోయాడు.దీంతో అక్కుడున్న కొందరు స్థానికులు కేకలు వేయగా,ప్రవాహానికి కొట్టుకుపో



తున్న ఆయన కొద్దిదూరం ప్రాంతానికి ఈదుకుంటూ ఎట్ట కేలకు ఒడ్డుకు చేరి సురక్షితంగా బయటపడ్డాడు.ఈ నేపథ్యంలో ఖానాపూర్ మండల ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు బాధన కుర్తి గ్రామానికి చేరుకుని మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించాడు.అనతతరం గోదావరి నది ప్రవాహాన్ని,పరిసరాలను,పరిస్థితిని పరిశీలించారు.ఎంపీడీవో మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా గత 5 రోజులుగా గోదావరి నది,పలు వాగులు,తీరా ప్రాంతాలకు వెళ్లరాదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలను ముందస్తుగా అలెర్ట్ చేసి హెచ్చరికలు జారీ చేశామని అన్నారు.అయినను అధికారుల హెచ్చరికలు పట్టించుకోక పోవడం విచారకరమని అన్నారు.ఎగువ కురుస్తున్న వర్షాలకు గోదావరి నదికి భారీ వరదలతో ఉధృతంగా ప్రవహిస్తోందని ఈ క్రమంలో నది తీరా ప్రాంతాలకు ప్రజలలెవరూ వెళ్లరాదని సూచించారు.ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించి పంచాయతీ కార్యదర్శులు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

# ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు

### ఉపాధ్యాయుడికి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాస్త్రి నగర్ లో నివాసముంటున్న మనోహర్ రెడ్డి సతీమణి మంజుల ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా నర్సాపూర్ జి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది.ప్రభుత్వ బాలికల హైస్కూల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న చిన్ని మనోహర్‌రెడ్డి పదవిరమణ పొందిన సందర్భంగా హైస్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయునికి విద్యార్థులు తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది భావితరాలకు బాటలు వేసి అందరి మన్ననలుపొంది ఉపాధ్యాయ వృత్తిలో ఎన్నో



సేవలందించి అందరూర ఆదరాభిమానాలు పొంది క్రమశిక్షణకు మారువేరుగా నిలిచిన ఉపాధ్యాయుడికి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వందశాతం 2వేల ఎకరాల్లో పంట నష్టం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్‌రెడ్డి

**ప్రజాపక్షం/బోధన్:** కురిసిన వర్షాల వల్ల బోదన్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంటలు నీట మునిగి వంద శాతం సుమారు 2వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం హంగర్గ గ్రామంలో పంట పొలాలను, ఇండ్లను వడ్డీ మోహన్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వం ఎకరానికి 35వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఒక్క ఏడాదే కాకుండా గత ఆరు సంవత్సరాలుగా సోయా,వరి, తంబాకు, ప్రతిసారి పోచంపాడ్ బ్యాక్‌వాటర్‌తో పంటలు పూర్తిగా నష్టపోతున్నారని, దీనికి శశ్వాత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీలో ఉమ్మడి జిల్లాలో గల ఎమ్మెల్యేలు తమ గళం అసెంబ్లీలో ఎత్తాలని పంట నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. నష్ట పరిహారం రాకపోతే పార్టీలకు అతీతంగా అందరూ ముందుకు వచ్చి



పోరాటం చేయాలని కోరారు.
బిజెపి బోధన్ మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు కూరెల్ల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శులు జంగం వెంకటేష్, దొనకంటి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు రాజురె మనోహర్, బిజెపి సినియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జిలు, రైతులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరదల నష్టానికి తక్షణ సహాయం అందించాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:**గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వరదల వల్ల బోర్లం, నీలా, తాడ్ బిలోలి గ్రామాల్లో పంటలు, కందకుర్తి గ్రామంలో ఇళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని, బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. రెంజల్ మండల పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలను ఎఐయూకెఎస్, ఎఐపికెఎంఎస్ బృందం పరిశీలించిన అనంతరం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. భారీ వరదల కారణంగా రైతుల చేతికొచ్చిన సుమారు 20వేల ఎకరాల్లోని సోయా పంట పూర్తిగా మునిగి



పాడైపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోయా పంటకు రూ.70వేలు, వరి పంటకు రూ. 50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రైతులకు మనోధైర్యం కల్పించి, పంటలకు బీమా వర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే కందకుర్తి గ్రామంలో వరదల వల్ల ఇళ్లు పూర్తిగా దెబ్బతిని సర్వం కోల్పోయిన బాధితులకు రూ.10లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. వరద బాధితులకు తక్షణ సహాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రభాకర్ విమర్శించారు. ఈ బృందంలో ఎఐపికెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.దేవరాం, రైతు నాయకులు పుట్టి నాగన్న, జిల్లా అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్, మాస్ లైన్ రూరల్ నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరం




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల దిశానిర్దేశాలపై,ఏఎస్పీ రాజేష్ మీన ఉదయం నిర్మల్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.సరైన ధ్రువపత్రాలు లేని 65 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని,సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించామని ఈ సందర్భంగా నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.అనంతరం సి.ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు,నిషేధిత మత్తు పదార్థాల వినియోగం,మద్యం పానం,మైనర్ల చేత వాహనాల నడపడం వంటి సామాజిక సమస్యలపై ప్రజలకు విపులంగా అవగాహన కల్పించారు.అలాగే ఆస్తి సంబంధ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు.రాబోయే గణపతి నిమజ్జన యాత్రలో డీజే ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని,వాటి వలన కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తోపాటు ఎస్ఐలు సంజీవ్,అజయ్,సాదిక్,గంగాధర్,శ్రావణి,పోలీస్ స్టేషన్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సాయమందేలా కృషి చేస్తా

### మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** భారీ వర్షాలతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం నుంచి సాయమందేలా తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు హామీనిచ్చారు. ఆదివారం ధర్పల్లి మండలంల హోన్నాజీపేట్ గ్రామశివారులోని ముత్యాల చెరువు తెగిపోవటంతో వాడీ, నడిమి తండా గ్రామాలు ముంపునకు గురి కాగా నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఇళ్లలోకి నీరు చేరి, తీవ్ర ఆవేదనలో ఉన్న కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 సంవత్సరాల్లో కురవని వర్షం ఇంత భారీ వర్షం కురిసిందన్నారు. వరదలతో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం నుండి వరద బాధితులకు సాయమందేలా తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు.

